TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 147 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.21.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ఇతర మతాలను కించపరిస్తే శిక్షిస్తాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో అన్ని మతాలను గౌరవిస్తూ, అందరికీ సమాన అవకాశాలు కల్పించటమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించా లని సూచించారు. ఎవరైనా ఇతర మతాలను కించపరు స్తూ మాట్లాడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు అసెంబ్లీలో చట్టాన్ని తెస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించా రు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మంత్రులు అజహరుద్దీన్, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ రాష్ట్రంలో మత ప్రాతిపదికన దాడులు చేసేందుకు ప్రయత్నించిన వారిని తమ ప్రభుత్వం అణచివేసిందని గుర్తు చేశారు. మైనారిటీలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు ఎవరి దయాదాక్షిణ్యాలు కాదనీ, అది వారి హక్కు అని స్పష్టం చేశారు. క్రిస్టియన్, ముస్లిం స్మశాన వాటికల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. మానవ సేవే మాధవ సేవగా భావించి, ప్రేమను పంచి, శాంతిని పెంచాలనే సూక్తిని ఏసుక్రీస్తు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారని కొనియాడారు. ద్వేషించే వారిని సైతం ప్రేమించాలంటూ ఆయన మానవాళికి మంచి సందేశమిచ్చారని తెలిపారు.

జీసస్ జన్మించిన డిసెంబర్ నెలలోనే కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మించారనీ, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కూడా ఇదే నెలలో ఏర్పడిందని గుర్తుచేశారు. ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వంతో పోటీపడి విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకొని పేదలకు అందించా యని కొనియాడారు. ఎవరెన్ని విధాలుగా ఇబ్బంది పెట్టినా, తమపై ఎంత దుష్ప్రచారం చేసినా, ఓర్పు, పట్టుదలతో శాంతిని కాపాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు



ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించామన్నారు.

50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌ను అందించి పేదల కుటుంబా ల్లో వెలుగులు నింపామన్నారు. ఆనాడు ఆహార భద్రత చట్టాన్ని కాంగ్రెస్ తీసుకొచ్చిందనీ, ఈ రోజు అదే పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 3.10 కోట్ల మంది పేదలకు సన్న బియ్యాన్ని అందిస్తున్నామని వివరించారు. రైతు రుణమా ఫీ చేసి, సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించటం ద్వారా వ్యవసాయాన్ని పండగ చేశామన్నారు. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించిందనీ, దానిలోని అంశాలను అమలు చేయటం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని చెప్పారు. అనంతరం వేడుకలకు విచ్చేసిన చిన్నారులకు సీఎం క్రిస్మస్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాట్సాప్ యూజర్లకు సీపీ సజ్జనార్ హెచ్చరిక



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వాట్సాప్ యూజర్లను హైదరాబాద్ సీపీ సజ్జనార్ అలర్ట్ చేశారు. 'హేయ్.. మీ ఫొటో చూశారా? అంటూ ఏదైనా లింక్ వచ్చిందా? తెలిసిన వారి నుంచి వచ్చినా సరే.. పొరపాటున కూడా క్లిక్ చేయకండి. ఇదొక 'ఘోస్ట్ పేయిరింగ్' స్కామ్. ఆ లింక్ క్లిక్ చేస్తే నకిలీ వాట్సాప్ వెబ్ పేజీ ఓపెన్ అవుతుంది. మీకు తెలియకుండా మీ వాట్సాప్ ఖాతా హ్యాకర్ల డివైజ్‌కు కనెక్ట్ అవుతుంది. ఒక్కసారి వారి చేతికి చిక్కితే.. మీ వ్యక్తిగత చాటింగ్స్, ఫొటోలు, వీడియోలు అన్నీ చూస్తారు. చివరికి మీ ఖాతాను మీరే వాడకుండా లాక్ చేస్తారు

## శిల్పారామంలో హస్తకళా మేళా ప్రారంభం

శేరిలింగంపల్లి :అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లా మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా శనివారం ప్రారంభమైంది. డెవలప్‌మెంట్ కమిషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్‌టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా, నేషనల్ జ్యూట్ బోర్డు, శిల్పారామం సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ హస్తకళా ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి చేనేత హస్త కళా ఉత్పత్తులు ఉదయం 10.30గంటల నుంచి రాత్రి 8గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాజస్థాన్ కోటా చీరలు, కోల్‌కతా జాంధానీ, తస్సార్,



బెంగాల్ కాటన్, కాంత వర్క్, ఆంధ్రప్రదేశ్ కలంకారీ, మంగళగిరి, వెంకటగిరి, ఉత్తరప్రదేశ్ బనారస్, మస్లిన్, గుజరాత్ బాందినీ, రాజకోట, అజ్రాక్ మొదలైన చీరలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అలాగే, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరుకు చెందిన హరిప్రియ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన చేసింది. గణేశా స్తుతి, అల్లరిపు, శివాష్టకం, జగన్మోహన్, వీరిందవని వేణు, శివ పదం, శ్రీ చక్ర రాజా మొదలైన అంశాలను హరిప్రియ, అనూష, హేమ వర్షిణి, ప్రవల్లిక, నీరజ, కిరణశ్రీ, శ్రీలేఖ, జ్ఞాన సద్యుతి ప్రదర్శించారు.

## అబద్ధాలు ఆడటంలో రేవంత్ రెడ్డికి నోబెల్ ప్రైజ్ ఇవ్వాలి

సంగారెడ్డి,జోగిపేట :అమృత్ తెలంగాణ: రాజకీయాల్లో అబద్ధాలు ఆడటంలో సీఎం రేవంత్‌రెడ్డికి నోబెల్ ప్రైజ్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాలలో గెలిచిన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులకు శనివారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో హరీశ్‌రావు ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కేసులు పెట్టినా, డబ్బులు పంచినా, గుండాయిజం చేసినా అద్భుతంగా ఎదిరించి గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటిందని చెప్పారు. ఎప్పుడైనా లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీ 90శాతం గెలిస్తే.. పది శాతం ప్రతిపక్ష పార్టీలు గెలుస్తాయని అన్నారు.


కానీ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 40 శాతం అంటే 4వేలకు పైగా సర్పంచ్ స్థానాలను గెలిచిందని తెలిపారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచులను కూడా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఖాతాలో వేసుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 శాతంలోపే సర్పంచుల స్థానాలు గెలిచిందని, కానీ ముఖ్యమంత్రి మాత్రం 66శాతం గెలిచామని బుకాయిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారికి భవిష్యత్ ఉంటదని, గెలిచిన వారికి బాధ్యత ఉంటుందని చెప్పారు. నిన్నటి వరకు దండం పెట్టి ఓటు అడిగి గెలువంగానే మారిపోకూడదని సూచించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ 10, 12 స్థానాలకు మించి గెలవదని జోస్యం చెప్పారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ కావాలని ఎదురుచూస్తున్నారని చెప్పారు.

పంట పండాలంటే నీళ్లు కావాలి, కరెంటు కావాలి, ఎరువులు కావాలన్నారు.



రేవంత్ రెడ్డి మాత్రం అప్పులు కావాలి.. మ్యాప్‌లు కావాలంటు న్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి.. ఎప్పుడైనా వ్యవ సాయం చేసావా? రైతుల కష్టం తెలుసా? అని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల 10 కోట్ల డబ్బును సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్‌కి పెట్టిండని ఆరోపించారు. "ఫుట్‌బాల్ కోర్ట్ నీ డబ్బుతో కట్టుకో రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వ సొమ్ముతో జల్సాలు చేయడం కాదు.. అందాల పోటీలతో, ఫుట్‌బాల్ పోటీలతో మనకేమైనా వచ్చిందా?" అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పట్నం మాణిక్యం, రాజేందర్, మనోహర్ గౌడ్, చంటి రాహుల్ కిరణ్, నరసింహులు, శివరాజ్ పాటిల్, మధుసూదన్ రెడ్డి, కొండల్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేమెంతో - మాకంత ఇవ్వాలి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో సీపీఎస్ ఉద్యోగులు ఎంతో నిధుల్లో అంత వాటా ఇవ్వాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలకు రూ.700 కోట్ల పెండింగ్ బిల్లుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నదనీ, అందులో సీపీఎస్ ఉద్యోగులకు రూ.వంద కోట్లు చెల్లించలేని స్థితి ప్రభుత్వానికి ఉన్నదా?అని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో సీపీఎస్ ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం పోరు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మ్యానిఫెస్టోలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీని నెరవేర్చాలని కోరారు. సీపీఎస్ విధానంలో ఉద్యోగ విరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగికి అన్ని వాయిదాలు చెల్లించిన తర్వాతే మార్కెట్ నుంచి పెన్షన్ కొనుక్కునే దుస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

అటు పాత పెన్షన్ లేక, ఇటు కొత్త పెన్షన్ రాక రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెన్షన్ లేకుండా కుటుంబాన్ని ఎలా పోషిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాం, కోశాధికారి నరేష్‌గౌడ్, హైదరాబాద్ అధ్యక్షులు నరేందర్‌రావు, నాయులు శ్యామ్ సుందర్, పవన్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, వెంకటేశ్, శ్రవణ్, చంద్రకాంత్, రాఘవేంద్ర, నిస్సార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభం

భద్రాచలం : అమృత్ తెలంగాణ: ఆధ్యాత్మిక వైభవంతో భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి ముక్కోటి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభమ య్యాయి. దశావతారాలలో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సీతారామచంద్ర స్వామి మత్స్య అవతారంలో దర్శనమిచ్చారు. వేకువజామునే మేలుకొలుపు సేవానంతరం పంచామృతాలతో మూలమూర్తులను అభిషేకించిన అర్చకులు.. పుష్పాలతో అలంకరించి ధూప దీప నైవేద్య ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తిని మత్స్యవతారంలో అలంకరింపజేసి దర్శనార్థం ఉంచారు. ముక్కోటి అధ్యయనోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుంచి రామయ్య దర్శనానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తున్నారు. వారికి ఎటువంటి



ఆటంకాలూ కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు స్వామివారు మత్స్యవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రెండో రోజైన ఆదివారం సీతారామచంద్ర స్వామి కుర్మావతారంలో దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అధికారులు శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని తన క్యాంపు కార్యాలయంలో కలిసి అధ్యయనోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. ఈనెల 29వ తేదీన జరిగే స్వామి వారి తెప్పోత్సవం కార్యక్రమానికి, 30వ తేదీన వైకుంఠ ఉత్తర ద్వారదర్శన కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం పలికారు.

## ఇంటర్ బోర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా జగదీశ్వర్‌రెడ్డి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఇంటర్మీడియెట్ బోర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా వెన్న జగదీశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్లా జయనాగ సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్ నాంపల్లిలో ఇంటర్మీడియెట్ బోర్డు ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా సంయుక్త కార్యదర్శి భీమ్‌సింగ్, మోహన్, బాబురావు, సంజయ్ కుమార్‌లు వ్యవహరించారు. సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇంటర్మీడియెట్ బోర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా జగదీశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్లా జయనాగ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా తోట మురళీధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా చంద్రమౌళి, కోశాధికారిగా వంశీకృష్ణ, మహిళా ప్రతినిధిగా స్వప్న జోషి, క్రీడల కార్యదర్శిగా ఎల్పుల మధు ఎన్నికయ్యారు.

## అధిక మొత్తంలో డబ్బు కోసమే 'పైరసీ' ఎంపిక

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు రవి కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అన్ని విషయాలపై పోలీసులు కూపీలాగి పలు విషయాలు రాబట్టినట్టు తెలిసింది. పోలీసుల విచారణలో అతడు సినిమా పైరసీకి పాల్పడిన విధానాన్ని వివరించినట్టు సమాచారం. పైరసీ సినిమా వెబ్‌పోర్టల్స్‌కు సేవలు మాత్రమే అందించానని, అన్ని ఉద్యోగాల మాదిరిగానే దీన్ని ఎంపిక చేసుకున్నానని విచారణలో రవి చెప్పినట్టు తెలిసింది. ముందు తాను చేసిన ఐటీ ఉద్యోగంలో సంపాదించిన దానికింటే అధిక మొత్తంలో డబ్బులు వస్తుండటంతో పైరసీని ఎంచుకున్నానని తెలిపినట్టు సమాచారం.

# శనివారం కలెక్టరేట్లోని తన చాంబర్లో డి సి సి బి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా బాధ్యతలు స్వీకరించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈ సందర్భంగా సహకార శాఖ, బ్యాంకు అధికారులు, సిబ్బంది కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, డిసిసిబి సీఈఓ సూర్యప్రకాష్, డిజిఎంలు వెంకటస్వామి, భీమేందర్, అసిస్టెంట్ రిజిస్టర్ ఆత్మరామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి విద్యా - వైజ్ఞానిక ప్రదర్శన. ప్రధాన ఆకర్షణగా విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు






మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి పట్టణంలోని కాన్వెంటు పాఠశాలలో రెండు రోజుల పాటు కొనసాగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ - విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను సూచించే విధంగా ఉపాధ్యాయులు వారిని ప్రేరేపించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. విద్యా - వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, వారు సమాజ సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనలను కొనసాగించాలని సూచించారు. ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా వారిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. వినూత్న ఆవిష్కరణల విభాగంలో తెలంగాణలో ఐదవ స్థానం సాధించడం ప్రత్యేక గర్వకారణమని చెప్పారు. అలాగే, రాష్ట్ర స్థాయి పోటీలు కామారెడ్డి లో జరగనున్నందున, విద్యార్థులను జాతీయ స్థాయికి ఆవిష్కరణలు ఎంపిక అయ్యేలా సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ ప్రదర్శనలో మొత్తం దాదాపు 600 ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఇందులో వైజ్ఞానిక విభాగం - 555, ఇన్స్పైర్ విభాగం - 46 ఎగ్జిబిట్లు ఏర్పాటు చేసారు. సైన్స్ ఫెయిర్ విభాగం - 50, ఇన్స్పైర్ విభాగం - 5 ప్రత్యేక ప్రదర్శనలను ఎంపిక చేశారు. ఉత్తమ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు విద్యార్థులు సృష్టించిన సోలార్ ఎనర్జీ, విండ్పవర్, పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు, ఆరోగ్యం, రోడ్డు భద్రత, రవాణ, ఆధునిక సాంకేతిక విజ్ఞానం వంటి ప్రదర్శనలు ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి డీఈఓ రాజేశ్వర్, ట్రస్మా అధ్యక్షుడు రంగినేని పవన్ రావు, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్, పాఠశాల ప్రిన్సిపాల్ మారియ రోజ్, సెక్టోరియల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెలంగాణ లో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేవారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తు ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తోందని చెప్పారు. వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. కాబట్టి వాహనదారులకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. రవాణా, పోలీస్, ఆర్టీసీ, సంబంధిత శాఖలు సమన్వయము చేసుకొని మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కాలేజీ లలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్పీడ్ డ్రైవింగ్ సహా అన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సగటున రోజుకు రోడ్డు ప్రమాదాల కారణంగా 20 మంది మరణిస్తున్నారన్నారు. అవగాహన ద్వారా ఒక్క రోడ్డు ప్రమాదాన్ని నివారించినా ఆ కుటుంబానికి వెలుగులు నింపినట్లే అన్నారు. కాబట్టి ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను, వాలంటీర్ ఆర్గనైజషన్ వారిని భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ మాట్లాడుతూ, వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ అఖిల్ మహాజన్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ ఆర్ఎం భవాని ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుఅన్నారం ఉపసర్పంచ్ గా సీపీఐ(ఎం) అభ్యర్థి పొన్న శిరీష సురేష్



కట్టంగూర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో ఈ నెల 11న నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతుతో సీపీఐ(ఎం) అభ్యర్థులుగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. తొమ్మిదో వార్డు మెంబర్గా పొన్న శిరీష సురేష్, మూడో వార్డు మెంబర్గా దెండె సురేష్ ఎన్నికయ్యారు. పొత్తులో భాగంగా పొన్న శిరీష సురేష్ ఉపసర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. ప్రజాసేవ చేయాలనే దృక్పథంతో ఎన్నికల్లో పోటీ చేశామని వారు తెలిపారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ గ్రామ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, సంక్షేమ పథకం అర్హులకు చేరేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ నెల 22న పొన్న శిరీష సురేష్ ఉపసర్పంచ్ గా, దెండె సురేష్ మూడో వార్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి వ్యక్తి మృతి హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు నిలిచేవి......



తిమ్మయ్య నడిపిన వాహనం ప్రమాదానికి గురైన దృశ్యం



ప్రమాదం జరిగిన వెంటనే రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు ప్రమాదానికి గురైన తిమ్మయ్యను అంబులెన్స్ లోకి తరలించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు



ప్రమాదానికి గురైన వెంటనే అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా దీలావర్పూర్ డిసెంబర్ 20 అమృత్ తెలంగాణ దిలావర్పూర్ మండలంలోని టోల్ ప్లాజా సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో గాయపడిన బైంసా మండలం మాగావ్ గ్రామానికి చెందిన ద్వారంగుల తిమ్మయ్య, చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది వాహనం అదుపుతప్పి తుమ్మ చెట్టుకు బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలైన తిమ్మయ్యను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రాణాలు దక్కలేదు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




జిల్లా అధికారులకు దిశ నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

నిర్మల్ జిల్లా కలెక్టరేట్ డిసెంబర్ 20 అమృత్ తెలంగాణ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన యూరియా యాప్ వినియోగంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు సులభంగా యూరియా పొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. జిల్లాలో ప్రతి రైతుకు ఈ యాప్ పై ఖచ్చితంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు సులభంగా తమకు కావల్సిన యూరియా పొందగలుగుతారని అన్నారు. యాప్ వాడకంలో రైతులకు సహాయపడాలని చెప్పారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ యాప్ ద్వారా యూరియా ఎక్కడ, ఎంత మొత్తంలో అందుబాటులో ఉందో సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. యూరియా, ఎరువుల వాడకంపై రైతులకు వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ ఉండాలని తెలిపారు. వారు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం ను బట్టి మాత్రమే రైతులు యూరియా వినియోగించేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. అధిక మోతాదులో యూరియా వల్ల కలిగే నష్టాలను వారికి వివరించాలని తెలిపారు. యూరియా వినియోగం శాస్త్రీయంగా ఉండాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల పొందే ఆర్థిక లాభాలను రైతులకు వివరించి, పెద్ద మొత్తంలో రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు చేసేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, డిఎస్ఓ నర్సయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ శాఖల విభాగాల మౌలిక సదుపాయాలను వెంటనే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశాలు



సంబంధిత అధికారులు పాల్గొన్న దృశ్యం



అధికారులతో సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 20 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లోని ఇంజనీరింగ్ శాఖల విభాగాల్లో పురోగతిలో ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్మాణంలో ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల వారిగా అనుమతులు లభించిన, పనులు ప్రారంభించిన, చివరి దశకు చేరిన, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనుల వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లభించి, పనులు ప్రారంభించినట్లయితే వెంటనే పనులు ప్రారంభించి సమయానికి పూర్తిచేయాలని తెలిపారు. పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసి, జిల్లా ప్రజలకు ఆయా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ భవనాలు, పాఠశాల అదనపు తరగతులు, మరమ్మత్తుల పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, నీటిపారుదల శాఖ పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తుల వంటి పనులను కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. చేపట్టిన పనులన్నింటినీ నాణ్యవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ నివేదికలను అందిస్తూ ఉండాలని అన్నారు. పనులు పూర్తయిన వాటిని వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ప్రోటోకాల్ పాటిస్తూ, ఈ ప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు.

# మిస్సింగ్ కేసు నమోదు

నమోదు చేసి విచారణ చేపట్టిన ఎస్సై గణేష్,



ఇంటి నుంచి కనిపించకుండా పోయిన ఎరుకల సార్ల నరేష్, ఫైల్ ఫోటో

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 20 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఎరుకల సార్ల నరేష్, 30 గత మూడు రోజుల నుండి కనిపించడం లేదని నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్ యందు అతని భార్య ఎరుకల సార్ల సాయవ్వ, ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ గణేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలి

కట్టంగూర్ : రైతులు మొబైల్ యాప్ ద్వారా తమకు కావలసిన యూరియాను బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యెడవల్లి గిరిప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన కట్టంగూరులో విలేకరులతో మాట్లాడారు. భూ యజమానులు, రైతులు, పట్టాదారులు, కౌలు రైతులు పట్టాదారు పాస్ బుక్ కు లింక్ అయి ఉన్న మొబైల్ నెంబర్ తో ఓటిపి నమోదు చేయడం ద్వారా మండలంలో అందుబాటులో ఉన్న యూరియా దుకాణాల వివరాలు తెలుపుతుందని, ఎకరాకు మూడు బస్తాల చొప్పున తమ అవసరం మేరకు ఎక్కడ లభిస్తుందో చూసుకొని కొనుగోలు చేయవచ్చునని చెప్పారు. మరిన్ని వివరాలకు విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# అయ్యప్ప స్వామి రక్తదానం

అయ్యప్ప మాలలో ఉండి అత్యవసర సమయంలో రక్తదానం చేసిన అన్నం నాగరాజ్ స్వామి.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 20: మెట్పల్లి పట్టణంలోని శ్రీ సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ మెట్పల్లి పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేష్ స్వామి రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ స్వామిని సంప్రదించగా మెట్పల్లి పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు,సామాజిక సేవకుడు అన్నం నాగరాజ్ స్వామికి సమాచారం తెలుపగ నాగరాజ్ స్వామి అయ్యప్ప మాలలో ఉండి కూడా వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన అన్నం నాగరాజ్ స్వామిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం,ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేష్, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్,పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు,స్వాములు, స్నేహితులు అభినందించారు.

# సంవత్సరాలకొద్ది బ్యాంకుల్లో మూలుగుతున్న డబ్బులను అసలైన లబ్ధిదారులకు అందేలా చూడాలి...

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బ్యాంకు అధికారులకు సూచించారు.......




అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



సమావేశానికి హాజరైన బ్యాంకు అధికారులు

నిర్మల్ జిల్లా డిసెంబర్ 23 అమృత్ తెలంగాణ సంవత్సరాలకొద్దీ బ్యాంకుల్లో నిల్వ ఉన్న డబ్బులు అసలైన అర్హులకు చేరేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో , చాలా ఏండ్లుగా బ్యాంకుల్లో ఉపసంహారించబడని నగదు అసలైన లబ్ధిదారులకు అందించేందుకు 'మీ డబ్బు- మీ హక్కు' అన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకుల్లో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు ఎన్నో ఏండ్లుగా ఉపసంహారించుకోకుండా ఉన్నాయని, వాటిని నిజమైన అర్హులకు అందించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ నగదు ఉపసంహారణ అంశంపై ప్రజల్లో అవగాహన కలిగేలా బ్యాంకు అధికారులు ప్రత్యేక అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ఖాతాల్లో ఎంత నగదు ఉపసంహారించకుండా ఉందో గుర్తించి, ఆ ఖాతాలకు ఎవరైతే అర్హులు ఉంటారో వారికి ఆ ఉపసంహారించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. డిఈఎఎఫ్ ఖాతాల నగదు మొత్తం లబ్ధిదారులు ఉపసంహారించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పలువురి అర్హులకు ఈ కార్యక్రమంలో భాగంగా నగదు ఉపసంహారణకు సంబంధించి పత్రాలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బిఐ ఎల్డిఓ- ఏజీఎం రాములు, టీజీబీ ప్రాంతీయ మేనేజరు నవీన్, ఎస్ఎల్ బిసి ఏజీఎం. డిసి చారి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నీ కలిసిన నూతన సర్పంచ్ లక్ష్మీకాంత




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సిరికొండ మండలం సొన్ పల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన గాయ్ కాండే లక్ష్మీ కాంత, వార్డు మెంబర్లు బుస్సెవాడ్ సంతోష్, అమోల్, సొన్ కంబ్లె సందీప్, జగతాప్ మౌనిక ఈశ్వర్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది..

# థర్డ్ పార్టీ అప్లికేషన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

తెలియని అప్లికేషన్లలో అన్ని అనుమతులను ఇవ్వరాదు.
సైబర్ నేరాలకు ఆతిథ్యమవుతున్న థర్డ్ పార్టీ అప్లికేషన్లు.
డాటా చోరీ, బ్లాక్మెయిలింగ్, మొబైల్ హ్యాకింగ్, సోషల్ మీడియా హాకింగ్ కు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు.
సైబర్ నేరాలకు వెంటనే 1930కు సంప్రదించాలి.
ఈవారం జిల్లాలో 22 ఫిర్యాదులు నమోదు.
"ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.
ఏఐ వీడియో మెసేజెస్,సోషల్ మీడియా ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,
బిజినెస్ ఫ్రాడ్, ఫేక్ కాల్స్, బ్లాక్మెయిలింగ్, డిజిటల్ అరెస్ట్ లాంటి నూతన సైబర్ నేరాలు.
సైబర్ బృందంచే పోస్టర్ల ఆవిష్కరణ.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి భారతదేశంలో సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మితిమీరి అమాయకులను మోసం చేస్తున్న సందర్భంలో ప్రజలు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. అప్రమత్తతోనే అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జిల్లాలోని సైబర్ బృందాలచే "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో ప్రతి పోలీస్ స్టేషన్లో వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరు ప్రస్తుత సమాజంలో ప్రజలు మోసపోతున్న సందర్భాలపై వివరణను అందించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కు సంప్రదించాలని, లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హావర్ ముఖ్యమైనదని, గంటలోపు ఫిర్యాదు చేసిన వారి నగదు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. సమాజంలో ముఖ్యంగా థర్డ్ పార్టీ అప్లికేషన్లను వినియోగిస్తూ మొబైల్ ఫోన్లో వాటికి పూర్తిగా అనుమతులను ఇవ్వడం వల్ల మొబైల్ ఫోన్ డాటా అనేది చోరీకి గురవుతుందని, దానివల్ల సామాన్య ప్రజల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లి బ్లాక్ మెయిల్ కి పాల్పడే అవకాశం ఉన్నందున థర్డ్ పార్టీ అప్లికేషన్లు వినియోగాన్ని నిరోధించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వెబ్సైట్లను అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసుకోకుండా ఉండాలని తెలిపారు. ఈ అప్లికేషన్లలో ముఖ్యంగా లోన్ ఆప్స్, ఏపీకె ఫైల్స్ ఉంటాయని తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియా నందు జాబ్ ఫ్రాడ్, వర్క్ ఫ్రం హెూం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ లతో సందేశాలతో కూడిన ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాంటివి నూతన సమాజంలో ప్రస్తుతం చలామణిలో ఉన్న నేరాలు వీటిని వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు వస్తాయని అత్యాశ చూపి మోసగాళ్లు అమాయకులను, యువతను, విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తుంటారని తెలిపారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా సైబర్ బృందం "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో అవగాహనతో ఉన్నటువంటి పోస్టర్లను ఆవిష్కరించారు. సమాజంలో అధికారుల పేరుతో మోసం చేసే ప్రయత్నం, అధికారి పేరుతో డబ్బులు పంపాలనే ప్రయత్నం సైబర్ నేరగాళ్లు చేస్తుంటారని బాధితులు ఎలాంటి వాటిని నమ్మకుండా




నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు.

జిల్లాలో నమోదైన పలు సైబర్ క్రైమ్ వివరాలు

థర్డ్ పార్టీ అప్లికేషన్లు వినియోగం ద్వారా ఒక వ్యక్తి యొక్క వాట్సప్ హ్యాకింగ్ కి గురై తన వాట్సప్ ద్వారా ఇతరులకు అత్యవసర పరిస్థితి అని చెప్పి 40 వేల రూపాయలను ఫైబర్ నేరగాళ్లు తస్కరించారు.

నేను 5 వేలకు బదులుగా 50వేల రూపాయల ను పంపాను అంటూ ఫైబర్ నేరగాళ్లు సరికొత్త మోసం ద్వారా బాధితులను మోసం చేస్తున్నారు.

లోన్ ఆప్స్ థర్డ్ పార్టీ ఆప్స్ ద్వారా వ్యక్తిగత డాటా చోరీకి గురవుతుందని దాని ద్వారా బ్లాక్మెయిలింగ్ కి పాల్పడ్డ ఒక బాధితుని ఫిర్యాదు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు అందిందని తెలిపారు.

ఇన్స్టాగ్రామ్ నందు నకిలీ వెబ్సైట్ ద్వారా దుస్తులను కొనుగోలు చేసిన బాధితురాలు 3,500 రూపాయలను నష్టపోయింది. ఈ కార్యక్రమంలో పరిపాలన ఏఎస్పి పి మౌనిక, సైబర్ క్రైమ్ బృంద సభ్యులు ఎఎస్ఐ సురేందర్, ఏసుదాస్, ఆహత్, శివ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డులు పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్..





అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 20: మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పారిశుద్ధ్య కార్మికులకు వెల్నెస్ హాస్పిటల్ నిజామాబాద్ వారి ఫ్యామిలీ హెల్త్ కార్డును పంపిణీ చేయడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెల్నెస్ హాస్పిటల్ నిజామాబాద్ వారి తో మాట్లాడి పారిశుద్ధ్య కార్మికులకు వెల్నెస్ ఫ్యామిలీ హెల్త్ కార్డు సంవత్సరానికి (50000) ఉచిత ట్రీట్మెంట్ సదుపాయము కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,వెల్నెస్ హాస్పిటల్ ముధస్సర్ అలీ, అబ్దుల్ జావిద్,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కట్టంగూరు సర్పంచ్ ను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



కట్టంగూరు :అమృత్ తెలంగాణ: పంచాయతీ ఎన్నికల్లో కట్టంగూర్ సర్పంచ్ గా గెలుపొందిన ముక్కాముల శ్యామల శేఖర్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు అభినందించారు. శనివారం నల్లగొండలో వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు శ్యామల శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. వారితోపాటు వార్డు సభ్యులుగా గెలుపొందిన ఏనుగు సైదులు, పురకం శ్రీనులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నర్సింహ్మాయాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెరుకు యాదగిరి, ఏకుల సైదులు తదితరులు ఉన్నారు.

# అచ్చంపేట ఎమ్మెల్యేను అభినందించిన టీపీసీసీ చీఫ్




అచ్చంపేట :అమృత్ తెలంగాణ: ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో అచ్చంపేట నియోజకవర్గంలో అధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడం పట్ల శనివారం హైదరాబాదులోని గాంధీభవన్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు. అచ్చంపేట నియోజకవర్గంలో 174 సర్పంచులకు గాను 127 సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించామని మహేష్ కుమార్ కు ఎమ్మెల్యే వంశీకృష్ణ వివరించారు. రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఫలితాలు ఇదే విధంగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం...

**ఈ నెల 21 న జాతీయ లోక్ అదాలత్**

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం**

**కక్షిదారులు ఈరోజు, రేపు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల విజ్ఞప్తి**



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఈరోజు, రేపు జరిగే జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్నహొజాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

ఈరోజు, రేపు జరిగే.. జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు.ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చున్నారు.అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

# రహదారి భద్రతా నియమాలు పాటించాలి



వనపర్తి : వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెలంగాణ లో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించే వారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తు ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తోందని చెప్పారు. వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. వాహనదారులకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. రవాణా, పోలీస్, ఆర్టీసీ, సంబంధిత శాఖలు సమన్వయము చేసుకొని మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కాలేజీ లలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్పీడ్ డ్రైవింగ్ సహా అన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సగటున రోజుకు రోడ్డు ప్రమాదాల కారణంగా 20 మంది మరణిస్తున్నారన్నారు. అవగాహన ద్వారా ఒక్క రోడ్డు ప్రమాదాన్ని నివారించినా ఆ కుటుంబానికి వెలుగులు నింపినట్లే అన్నారు. ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను, వాలంటీర్ ఆర్గనైజేషన్ వారిని భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈ ఈ దేశ్యా నాయక్, డి టీ ఓ మానస, డి ఎం హెచ్ ఓ సాయినాథ్ రెడ్డి, పంచాయత్ రాజ్ ఈ ఈ మల్లయ్య, ఐ ఆర్ ఏ డిడి ఆర్ యంమురళి కృష్ణ,ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన..





జన్నారం : అమృత్ తెలంగాణ: యూరియా బుకింగ్ ఆప్ పై కామన్పల్లి గ్రామంలో శనివారం రైతులకు అవగాహన కల్పించటం జరిగిందని కవ్వాల్ క్లస్టర్ ఏఈఓ సయ్యద్ అక్రమ్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..యూరియా కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా సునాయసంగా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఆప్ తీసుకురావటం జరిగిందన్నారు. తమ సెల్ ఫోన్లలో నుంచి రైతులు ప్లే స్టోర్ నుండి ఫర్టిలైజర్ ఆప్ డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నెంబరు, పట్టా పాస్బుక్ ఓటీపీ ద్వారా లాగిన్ అయి సాగు చేసిన పంట నమోదు చేసి డీలర్ సెలెక్ట్ చేసుకొని బుకింగ్ చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు యాప్ ద్వారా మాత్రమే యూరియాను కొనుగోలు చేయవచ్చున్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు రామటేంకి రాజేష్, గుర్రం గోపాల్ రెడ్డి,కళ్ళెం రవీందర్ రెడ్డి, కోన శ్రీను, సంగ లక్ష్మయ్య, రాసమల్ల రమేష్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నిర్వాహకులు ఎంబడి మహేష్, మల్లేష్ పాల్గొన్నారు.

# సర్పంచ్ ల ప్రమాణ స్వీకారానికి ముస్తాబవుతున్న జీపీ కార్యాలయాలు

జన్నారం : అమృత్ తెలంగాణ: జన్నారం మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యాలయాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులతో 22న ప్రమాణ స్వీకారం చేయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మండలంలోని బాదంపల్లి గ్రామపంచాయతీని కార్యదర్శి సంతోష్ ఆధ్వర్యంలో సున్నాలు వేయిస్తున్నారు. 22న నూతన సర్పంచ్ విజయలక్ష్మి లక్ష్మీరాజం, పో నకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సుష్మా భూమేష్ తో సహా 29 గ్రామపంచాయతీలలో సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పలు పంచాయతీలను కూడా అధికారులు ముస్తాబు చేశారు.

# టాప్ తీసేస్తూ ఫొటోకు ఫోజులిచ్చిన పాయల్



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు వింటే చాలు కుర్రకారు గుండెల్లో హీటు పడుతుంది. ఆర్ఎక్స్ 100 చిత్రంతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్న స్థాయిలో హిట్టు కొట్టలేకపోయింది. 2017లో పంజాబీ చిత్రం చన్నా మెరెయాతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ హాట్ బ్యూటీ సోషల్ మీడియా వేదికల్లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట పెడుతుంటుంది. తాజాగా ఇన్ స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేసింది. అందులో పాయల్ రాజ్ పుత్.. తన టాప్ ను విప్పేస్తూ ఫొటోకు ఫోజులు ఇచ్చింది. అందులో వైట్ కలర్ నెట్టెడ్ టాప్ ఉండగా.. లోపల బ్రా ఉంది. జీన్స్ విత్ బ్రాలో తన ఎద అందాలను పైకెత్తి మరీ చూపిస్తోంది క్యూట్ బ్యూటీ. సైడ్ లుక్ లో గట్టిగా నవ్వుతూ తల పైకెత్తి... టాప్ విప్పేస్తూ... అందాలు ఆరబోసింది. ఈ ఫొటో చూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఫొటో షేర్ చేసిన అరగంట లోపే వేలల్లో లైకులు వందల్లో కామెంట్లు వచ్చాయి. పాయల్ రాజ్ పుత్ కు ఒక్క ఇన్ స్టాలోనే 4.1 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ హాట్ బ్యూటీ 2 వేల 570 పోస్టులను షేర్ చేసింది.

# డబుల్ హ్యాట్రిక్ ఒక్క అడుగు దూరంలో నాని!



దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నిర్మాతగా నేచురల్ స్టార్ నాని సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వాల్ పోస్టర్ సంస్థ ను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. తొలిసారి డీఫర్ దోపీడి సినిమాకు నాని నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టాడు. ఆ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై ఐదేళ్ల గ్యాప్ అనంతరం వాల్ పోస్టర్ పై అ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు కంటెంట్ బేస్డ్ చిత్రానికి మంచి పేరొచ్చింది. కమర్శియల్ గా భారీ లాభాలు తీసుకురాలేదని గానీ నిర్మాతగా మాత్రం నానికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అదే సినిమాతో ప్రశాంత్ వర్మ అనే ట్యాలెంట్ కుర్రాడు బయటకు రాగలిగాడు. అటుపై హిట్ ది ఫస్ట్ కేసు అంటే బ్లాక్ బస్టర్ అందుకు న్నాడు. వాల్ పోస్టర్ సంస్తకు ఈ సినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. దీంతో ఆ ప్రాంచైజీని కొనసాగించి ఓ బ్రాండ్ లా మార్చేసాడు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన హిట్ ది సెకెండ్ కేస్ కూడా మంచి విజయం సాధించడంతో భారీ లాభా లొచ్చాయి. ఇటీవల రిలీజ్ అయిన కోర్టు కూడా భారీ విజయం సాధించింది. వాల్ పోస్టర్ సంస్థలో ఇదే భారీ వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు కూడా సృష్టించింది. ప్రస్తుతం నాని హిట్ థర్డ్ కేసు లో హీరోగా నటిస్తూనే నిర్మాతగానూ పని చేస్తున్నాడు. దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉ న్నాడు. హిట్ ది థర్డ్ కేస్ కూడా విజయం సాధిస్తే నిర్మాతగా నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని చూస్తోన్న నాని ఖాతాలో ఇదో కొత్త రికార్డు అవుతుంది. మీడియం రేంజ్ హీరోల్లో ఇలాంటి అటెంప్ట్ లు ఎవరూ చేయలేదు. స్టార్ హీరోల్లో కూడా ఇలా సక్సెస్ అయింది ఎవరూ లేరు. ఆ రకంగా నేచురల్ స్టార్ ఈ సినిమాల మధ్యలోనే మీట్ క్యూట్ సిరీస్ ను కూడా నిర్మించాడు. అయితే అది ఓటీటీ రిలీజ్ గానే పరిగణించాలి.

# సగం వయసు హీరోయిన్‌తో.. భుజం తడుముకున్న హీరో!



సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సల్మాన్ వయసు 59 సంవత్సరాలు.. రష్మిక వయసు 28 సంవత్సరాలు.. సగం కంటే ఎక్కువ వయసు తేడా ఉంది. పరిశ్రమలో ప్రస్తుతం ఇది చర్చనీయాంశమైంది. అయితే దీనిని విశ్వనటుడు కమల్ హాసన్ తోసి పుచ్చారు. హీరోయిన్‌కి ఎటువంటి సమస్య లేకపోతే.. హీరోయిన్ తల్లి లేదా తండ్రికి ఎటువంటి సమస్య లేకపోతే, మీకు ఏంటి సమస్య? ఆమె (రష్మిక) వివాహం చేసుకుని ఒక కుమార్తెను కన్నప్పుడు, ఆమె పెద్ద స్టార్ అయినప్పుడు, మేము కూడా (కలిసి) పని చేస్తాము. మేము తప్పనిసరిగా ఆమె తల్లి అనుమతి పొందుతాము.. అని అన్నారు. 60లు 70లలో ఉన్న మన సూపర్‌స్టార్‌లను రెగ్యులర్‌గా అడిగే ప్రశ్న కమల్ హాసన్ కి ఎదురైంది. కమల్ హాసన్ ని చాలా కాలం క్రితమే జాతీయ మీడియా వయసు వ్యత్యాసం గురించి ప్రశ్నించింది. నిజానికి 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నటులు దక్షిణాది సినిమాల్లో హీరోగా కొనసాగుతున్నారా? అని ప్రశ్నించగా, హాలీవుడ్ స్టార్ల వయసు గురించి ప్రస్తావించారు. క్లింట్ ఈస్ట్‌వుడ్, చార్లెస్ బ్రాన్సన్, క్యారీ గ్రాంట్, అమితాబ్ బచ్చన్ లను ఉదాహరణలుగా చూపించారు. నిజానికి దిలీప్ (కుమార్) సాబ్ తన 40ల మధ్యలో ఉన్నప్పుడు రామ్ ఔర్ శ్యామ్ పాత్రను పోషించారు. కాబట్టి మనం ప్రయాణించగలిగినంత వరకు వెళ్లాలి! అని కమల్ హాసన్ అన్నారు. నేను చేయగలిగేది 50లలో ఉన్నప్పుడు కాలేజ్ విద్యార్థి పాత్రను పోషించనని అన్నారు. ఒక్క అడుగు దూరంలో నాని! సగం వయసున్న హీరోయిన్లతో ప్రేమలో పడితే ఎలా? అని ప్రశ్నించగా, నిజ జీవితంలోను నేను ఇలా చేయగలను. అది అంత కష్టం కాదు. కళ జీవితాన్ని అనుకరిస్తుంటే అది చాలా సాధ్యమే. ఒనాసిస్ (నటుడు) తన వయసులో సగం ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. తనకు 60 వచ్చినా తన పాత్రలు వయసుకు తగ్గట్టే తీర్చిదిద్దారని తెలిపారు. చాలా చిన్నవాడిగా నటించడం లేదని, చిన్న వయసు నటీమణులతో నటించడానికి అభ్యంతరం లేదని అన్నారు.






# ఎద సోకులతో కాక పుట్టిస్తున్న కేతిక

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com